# అరాచక పాలనా..
# కేసీఆర్ సంక్షేమ పాలనా..

- ప్రజలారా ఏది కావాలో మీరే ఆలోచించుకోవాలి
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఇంటింటా ప్రచారం


బోయినపల్లిలో మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

బోయినపల్లి, నవంబర్ 25: తెలంగాణ రాక ముందు కాంగ్రెస్ పాలనలో నక్సలైట్లు, అమాయక యువకుల ఎన్‌కౌంటర్లతో ఎన్నో కుటుంబాలు వీధినపడ్డాయని.. మళ్లీ వారికి అవకాశమిస్తే అరాచకాలు, అక్రమాలు, అవినీతి కొనసాగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్ పేర్కొన్నారు. చొప్పదండి బీఆర్ఎస్ అభ్య ర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా శనివారం రాత్రి ఆయన బోయినపల్లిలో ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బస్టాండ్‌లో ఆయన మాట్లాడారు. కష్టపడి సాధించుకున్న రాష్ట్రాన్ని కాంగ్రెస్‌కు అప్పజెప్పితే మళ్లీ అవినీతి అక్రమాలతోపాటు రాక్షస పాలనే వస్తుందన్నారు. ప్రజల యోగ క్షేమాలు చూసే కేసీఆర్ పాలన కావాలా? అక్రమాలు, అన్యాయాలతో చేసే కాంగ్రెస్ పాలన కావాలా? అని నిర్ణయం తీసుకొనేది ప్రజలేనన్నారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేయాలని కోరారు. బీఆర్ఎస్ వస్తే సీఎం కేసీఆర్ ఒక్కరే ముఖ్యమంత్రి అని, కానీ తప్పిపోయి కాంగ్రెస్ వస్తే కాంగ్రెస్‌లో పది మంది ముఖ్యమంత్రి అభ్యర్థులున్నారని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో బోయినపల్లి మండలం మానువాడ జలాశయం నిర్మాణం చేయకముందు కాంగ్రెస్ ప్రభుత్వం పనులు ప్రారంభిస్తే ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉన్నట్లుగా అర్థాంతర నిర్మాణ పను లు జరిగి అందులో తుమ్మచెట్లు మొలిచాయన్నారు. కేసీఆర్ పాలనలో మానువాడ ఎస్సారార్ జలాశయంతోపాటు రాష్ట్రంలోని ప్రాజెక్టులన్ని శరవేగంగా జరిగాయన్నారు. మిషన్ కాకతీయతో చెరువులన్నీ సర్వాంగ సుందరంగా ముస్తాబైనట్లు చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగినపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేంసాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ సురేందర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత చెన్నాడి అమిత్‌కుమార్, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమ, సెస్ డైరెక్టర్ సుధాకర్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, వైస్‌ఎంపీపీ నాగయ్య, సర్పంచ్ లతాశ్రీ, ఎంపీటీసీ బుచ్చమ్మ, నాయకులు లక్ష్మీరాజం, శంకర్, బాబు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### సమస్యలన్నీ పరిష్కరిస్త

మండలంలో కొన్ని సమస్యలు మిగిలిపోయినయి. మరోసారి అధికారంలోకి రాగానే వాటన్నింటినీ పరిష్కరించే బాధ్యత నాదే. ఈ ఐదేండ్లలో జరిగిన అభివృద్ధిని చూసి మరోసారి నన్ను ఆశీర్వదించండి. బోయినపల్లి కుడి కాలువ నిర్మాణం చేసి చెరువు నింపుత. స్థానికుడినైన నాకే పట్టం కట్టాలి. కాంగ్రెస్, బీజేపీని నమ్మితే గోసపడుతం.

*- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్*

# కాంగ్రెస్ వస్తే అంధకారమే

- అరవై ఏండ్లలో ఏం చేయనోళ్లు.. ఇప్పుడేం చేస్తరు?
- వాళ్లవి వారంటీ లేని గ్యారంటీలు
- రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్
- చందుర్తి మండల కేంద్రంలో ప్రచారం


చందుర్తి మండల కేంద్రంలో మాట్లాడుతున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్, బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

చందుర్తి, నవంబర్ 25: 'కాంగ్రెస్‌కు ఓటేస్తే రాష్ట్రం అంధకారంలోకి వెళ్ల డం ఖాయం. అరవై ఏండ్ల పాలనలో ఏం చేయనోళ్లు? ఇప్పుడేం చేస్తరు? వాళ్లవి వారంటీ లేని గ్యారెంటీ హామీలు.. వారిని నమ్మితే గోసపడుతం'.. అని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, వేములవాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బోయినపల్లి వినోద్‌కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆయన మండల కేంద్రంతోపాటు మల్యాలలో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణకు కాంగ్రెస్‌కు ఇస్తే రాష్ట్రం కుక్కలు చింపిన ఇస్తరులెక్క చేస్తారన్నారు. వాళ్లు అధికారంలో ఉన్నప్పుడు నిరంతర కరెంటు ఎందుకు ఇయ్యలేదని ప్రశ్నించారు. కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అన్నివర్గాల కోసం సంక్షేమ పథకాలు అమలు చేశారని ప్రశంసించారు. నాటి కాంగ్రెస్ పాలన.. నేటి బీఆర్ఎస్ పాలన ఎలా ఉన్నదో ప్రజలంతా ఆలోచన చేయాలన్నారు. కారు గుర్తుకే ఓటేసి వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావును గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇక్కడ పార్టీ మండలాధ్యక్షుడు మ్యాకల ఎల్లయ్య, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యుడు బత్తుల కమలాకర్, గ్రామశాఖ అధ్యక్షుడువెంకన్న, ఏఎంసీ డైరెక్టర్ మల్లయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ రవి పాల్గొన్నారు.

### అందుబాటులో ఉండి సేవ చేస్త..

నియోజకవర్గ ప్రజల కష్టసుఖాలు తెలిసినోన్ని. ఎల్లప్పుడు అందుబాటులో ఉండి సేవ చేస్త. నాకు ఒక్క అవకాశమిస్తే మీ సమస్యలన్నీ పరిష్కరిస్త. మండల కేంద్రంలో సెంటర్ లైటింగ్, మహిళా డిగ్రీ కళాశాల, మినీ స్టేడియం, రైతులకు మార్కెట్‌యార్డ్ అందుబాటులోకి తీసుకువస్త. కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని చూసి మళ్లీ ఆదరించండి.

*- చల్మెడ లక్ష్మీనరసింహారావు, వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి*


చందుర్తి మండల కేంద్రంలో ఎన్నికల సమావేశానికి హాజరైన గ్రామస్తులు


రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో మానవహారంగా ఏర్పడి బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలుపుతున్న నాయకులు, ప్రజలు

## కేటీఆర్‌కు మద్దతుగా
# మానవహారం

- ప్రత్యేక ఆకర్షణ గా కారు బొమ్మ
- పెద్ద ఎత్తున హాజరైన ప్రజలు

సిరిసిల్ల టౌన్, నవంబర్ 25: అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిసిల్లలోని మూడో వార్డులో ఓటర్లు వినూత్న పద్ధతిలో మంత్రి కేటీఆర్‌కు మద్దతు తెలిపారు. మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో స్థానిక గీతానగర్, విద్యానగర్ చౌరస్తాలో కారు బొమ్మతోపాటు బీఆర్ఎస్, కేసీఆర్, కేటీఆర్ అక్షరమాల రూపంలో మానవహారంగా ఏర్పడి బీఆర్ఎస్‌తోపాటు కేటీఆర్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. సుమారు 400 పైగా స్థానికులతోపాటు బీఆర్ఎస్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడంతో పండుగ వాతావరణం నెలకొన్నది. పదేండ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో జరిగిన అభివృద్ధికి కృతజ్ఞతగా మానవహారం ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగరావు, టీపీటీడీసీ చైర్మన్ గూడూరి ప్రవీణ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, తదితరులు పాల్గొన్నారు.


జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో కారు బొమ్మ వద్ద మానవహారంగా ఏర్పడిన బీఆర్ఎస్ శ్రేణులు


జిల్లా కేంద్రంలోని మూడో వార్డులో విద్యుద్దీప కాంతులో మానవహారం

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్


విలాసాగర్‌లోర్యాలీ తీస్తున్న ఎమ్మెల్యే సుంకె

బోయినపల్లి, నవంబర్ 25: స్వరాష్ట్రంలో గత తొమ్మిదిన్నరేండ్లలో బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి జరిగిందని, సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సబ్బండవర్గాలకు సంక్షేమ పథకాలు అందాయని చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలాసాగర్, మర్లపేట, గుండన్నపల్లి, స్తంబంపల్లి గ్రామాల్లో ఇంటింటా ఎన్నికల ప్రచా రం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్‌కు అవకాశమిస్తే రాష్ట్రం మళ్లీ కుక్కలు చింపిన విస్తరే అవుతుందని చెప్పా రు. కేసీఆర్ పాలనలో రైతులతోపాటు అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. సంక్రాంతి పండుగకు వచ్చే పగటి వేషగాళ్ల లెక్క కాంగ్రెస్ నేతలు ఇప్పుడు ఇప్పుడొచ్చి అమలుకు నోచుకోని హామీలు ఇస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్‌పై ఆరోపణలు చేస్తూ, ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకు యత్నిస్తున్నారని ఆరోపించా రు. ప్రజలందరూ ఆలోచించి ఓటేయాలన్నారు. నేను ఈ ప్రాంత బిడ్డను.. ఎప్పటికీ ఇక్కడే ఉంటా.. మీ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని చెప్పారు. కాంగ్రెసోళ్లను నమ్మితే ఐదేండ్లు గోసపడాల్సిందేనని స్పష్టం చేశారు. ముఖ్యమం త్రి కేసీఆర్ రైతుల కోసం ప్రత్యేకంగా లక్ష కోట్ల వ్యయంతో ప్రాజెక్టులు నిర్మాణం చేపట్టడంతోనే ప్రతి ఇంటా సిరులుపంట పండుతున్నదని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు జోగి నపల్లి రవీందర్‌రావు, జోగినపల్లి ప్రేమ్‌సాగర్‌రావు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ముదుగంటి సురేందర్‌రెడ్డి, సీనియర్ నేత చెన్నాడి అమిత్‌కు మార్, ఎంపీపీ వేణుగోపాల్, జడ్పీటీసీ ఉమాకొండయ్య, సెస్ డైరెక్టర్ సుధాకర్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ లచ్చిరెడ్డి, ఏఎంసీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొండయ్య, సర్పంచులు స్వప్నాంజలి, సుకన్య, లక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.